

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శుక్రవారం 24 నవంబర్ 2023 www.navatelangana.com

ప్రలోభాల పర్వం..!



అసెంబ్లీ ఎన్నికలు తుదిఘట్టంకు చేరుకుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పోలింగ్‌కు ఇంకా ఏడు రోజులే మిగిలి ఉండడంతో అభ్యర్థులు పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయా పార్టీల అగ్ర నేతలను పిలిపించి తమకు మద్దతుగా ప్రచారం చేయించుకుంటున్నారు. ఒకపక్క ప్రచారం ముమ్మరంగా చేస్తునే మరో పక్క ప్రలోభాలకు తెర లేపారు. ఎలాగైనా ఓట్లు సాధించాలని లక్ష్యంతో కింది స్థాయి క్యాడర్ పై దృష్టి పెట్టారు. వలసలలు పెంచుకుంటే ఉపయోగం ఉంటుందని అన్ని పార్టీల అభ్యర్థులు దానిపై దృష్టి పెట్టారు. దీంతో కింది స్థాయి క్యాడర్ కండువాలు మారుస్తూ జంపింగ్ చేస్తున్నారు. తమ క్యాడర్ పార్టీలు మారకుండా అభ్యర్థులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ వలసలు ఆగడం లేదు. సామాజిక కులాల వారీగా ప్రతిరోజు సాయంత్రం వేళలో దావతులు ఇస్తూ తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పోలింగ్ కు ఒక్కరోజు ముందు ఓటుకు నోటు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మరోపక్క ఆయా పార్టీల అభ్యర్థులు అగ్ర నేతలను పిలిపించుకొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దీంతో ఊరు వాడ ఆయా పార్టీల జెండాలతో అన్ని నియోజకవర్గాలు కోలాహలంగా మారాయి.

- కిందిస్థాయి క్యాడర్ పై దృష్టి
- సామాజిక వర్గాల వారికి దావతులు
- అన్ని పార్టీలకు వారే ప్రచారకులు
- ఓటుకు నోటు ఇచ్చేందుకు సిద్ధం
- హోరాహోరీగా సాగుతున్న ప్రచారాలు
- అభ్యర్థుల బలాలపై జనాల్లో చర్చ

నవతెలంగాణ -మిర్యాలగూడ

అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసే ప్రధాన పార్టీలు అభ్యర్థులు సామాజిక కులాల వారీగా దావతులిచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో ఫంక్షన్ హాళ్లలో, రహస్య ప్రదేశాల్లో సమావేశాలు నిర్వహించి మందు, విందు ఇచ్చి మచ్చిక చేసుకుంటున్నారు. ఎన్నికల్లో తమకు సహకరించాలని తమను గెలిపిస్తే మీ మీ సామాజిక వర్గాలకు భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇస్తున్నారు. కుల సంఘాల భవనాలు, అభివృద్ధికి కృషి చేస్తామని హామీలుస్తున్నారు. అదేవిధంగా ఆయా రంగాలలో పనిచేసే కార్మిక సంఘాలను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. దావతులతోపాటు ఓటుకు నోటు ఇస్తామని ఈసారి మాకు అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నారు. మీ రంగాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇస్తున్నారు.

అన్ని పార్టీలకు ప్రచారకులు వాళ్లే

ప్రధాన పార్టీల అభ్యర్థుల కు ఆయా గ్రామాల్లో వార్డుల చెందిన జనాలే ప్రచారకులుగా మారారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలకు ప్రచారాలు చేస్తూ వారిచ్చే కొద్ది గొప్ప డబ్బుతో కుటుంబాల చిన్న చిన్న ఖర్చులను వెళ్లదీసుకుంటున్నారు. ఆయా పార్టీల అగ్ర నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. వేలాది మంది జన సమీకరణ చేసి బహిరంగ సభలు సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం చేసుకుంటున్నారు. అన్ని పార్టీలకు ఆ జనాలే వెళ్లి అందరు అభ్యర్థులను ▸ మిగతా 7లో...



మీవాడిగా ఉంటా... ఆశీర్వదించండి

- దామరచర్లలో జూలకంటి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-దామరచర్ల

నేను మీ వాడిని మీకోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. 45 ఏండ్లుగా రాజకీయంలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నా... నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం దామరచర్ల మండలంలోని రామోజీ తండా, ధనియాల తండా, సత్ తండా, జైతి రాం తండా, గొట్టే తండా బొల్లిగుట్ట తండా, వాచ్య తండా, నరసాపురం, వాడపల్లి, టీవీ గూడెం, ఇర్కి గూడం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉన్నానని చెప్పారు. లిఫ్టుల ఏర్పాటు కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేసి మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. అలాంటి వారిని గెలిపిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్‌లో కూర్చుంటారని అదే తనను గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల కోసం పనిచేసే తనకు ఈసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు రమేష్, క్రాంతి కుమార్, ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, పాపా నాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను కాంతారావు ,తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో


దేవరకొండలో

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమవుతాం

- తెలంగాణ గొంతు కేసీఆర్‌ను పీకేసే కుట్ర
- హుజూర్‌నగర్, దేవరకొండ రోడ్‌షోల్లో మంత్రి కేటీఆర్

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమవుతామని, గతంలో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ప్రజలు ఆగమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని, దేవరకొండలో ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌లను గెలపించాలని నిర్వహించిన కార్నర్‌సమావేశం, రోడ్‌షోలో ఆయన మాట్లాడారు.

▸ వివరాలు మెయిన్‌లో..

ఆలేరులో... ద్విముఖ పోరు



- గొంగిడి సునీత,బీర్ల ఐలయ్య మధ్యే పోటా పోటీ
- కేసీఆర్ సంక్షేమ పథకాల పై సునీతమ్మ ఆశలు
- ఆమె గెలుపునకు భర్త మహేందర్ రెడ్డి ఎత్తులు
- సామాజిక సేవలు ,బీసీ, ఎస్సీ వర్గాలపై ఐలయ్య ఆశలు
- బీజేపీ చీల్చే ఓట్లు ఎవరికి లాభమో..



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గంలో ముఖాముఖి పోరు నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య మధ్య హోరాహోరీగా పోటీ నెలకొంది.2018లో 2 లక్షలా 9 వేలా266 ఓట్లకు గాను కాంగ్రెస్ అభ్యర్థికి 61,723 ,బీఆర్ఎస్ అభ్యర్థికి 94, 443 ఓట్లు రాగా బీఎల్ఎఫ్ అభ్యర్థికి 10215, బీఎస్పీ అభ్యర్థికి ▸ మిగతా 7లో...



నేడు నకిరేకల్ రానున్న రేవంత్ రెడ్డి

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నేడు (24న) ఉదయం 11 గంటలకు పట్టణంలోని మినీ స్టేడియంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు. గురువారం రాత్రి ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. ఈ సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజగోపాల్ రెడ్డి, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఆయన వెంట టిపిసిసి ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, యా స కరుణాకర్ రెడ్డి, దుబ్బాక యాదగిరి రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, నాయకులు వ్యాసారపు వెంకన్న, నాగులంచ వెంకటేశ్వరరావు, మంగినపల్లి రాజు, గుణగంటి రాజు, నరసింహ ఉన్నారు.

ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 30న జరిగే సాధారణ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గానికి సంబంధించిన ప్రక్రియను పరిశీలించారు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత కేశవ్ ఆధ్వర్యంలో ఈ.సి. ఐ ఎల్.ఇంజనీర్లు సహాయం తో ఈ.వి.యం.ల (రిజర్వ్) తో సన్నద్ధం(కమిషనింగ్), బ్యాలెట్ పేపర్ లోడింగ్, అభ్యర్థుల సెట్టింగ్ నిర్వహించారు.ఇందులో భాగంగా రాజకీయ పార్టీల,అభ్యర్థుల సమక్షంలో పనితీరు పరిశీలనకు ర్యాండం గా కొన్ని ఈ.వి.యం.లు, వివి ప్యాట్ మాక్ పోల్ నిర్వహించి నిర్వహించారు. నియోజకవర్గం లోని 305 పోలింగ్ స్టేషన్ లకు సంబంధించి 763 బ్యాలెట్



యూనిట్ లు, 381 కంట్రోల్ యూనిట్ లు, 427 వి.వి. ప్యాట్ లను13 టెబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహించారు. 23, 24 తేదీల్లో కమీషనింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అతిసమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిశీలన



నవతెలంగాణ-నార్కట్ పల్లి

ఈ నెల 30న జరగబోయే సాధారణ శాసనసభ ఎన్నికలలో మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెంలో గల పోలింగ్ స్టేషన్‌లను అతిసమస్యాత్మక స్టేషన్‌లుగా గుర్తించి జనరల్ ఎలెక్షన్ పోలీసు ఆబ్జర్వర్ అడిషనల్ డీజీ, యూపీ క్యాడర్ విజయ్ సింగ్ మీనన్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ టి మహేష్ , సబ్ ఇన్స్పెక్టర్ డి. సైదాబాబు తో కలిసి పోలింగ్ స్టేషన్ లను, గ్రామాన్ని గురువారం సందర్శించి ప్రజలతో ప్రస్తుత గ్రామ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసు లతో ఆ గ్రామ నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల గురించి, శాంతి భద్రతల గురించి, గత ఎలెక్షన్స్ లో జరిగిన వివాదాల గురించి అడిగి తెలుసుకున్నారు, త్వరలో జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేందుకు సరైన ప్రణాళిక రూపొందించమని సూచించారు.

ప్రతి హామీని నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యం

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ

నవతెలంగాణ-మునుగోడు

ప్రతి హామీని నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీదేవి గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈదా నిర్మల శరత్ బాబు, మండల నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , ఉప సర్పంచ్ పందుల పవిత్ర శీను, వార్డు మెంబర్ పాలకూరి అశోక్, కృష్ణ, పోలెరాజు ఉన్నారు.

'కూసుకుంట్లతోనే మునుగోడు అభివృద్ధి'

మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, చెరుకు లింగం గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు అభివృద్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమని మండల మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. గురువారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో గ్రామ శాఖ వర్కాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార



నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డమ్మీ బ్యాలెట్ బాక్స్ తో ప్రజలకు అవగాహన కల్పించి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్క లక్ష్మయ్య,సీనియర్ నాయకులు సంగెపు గిరినేత, ఎడ్ల మల్లేష్ యాదవ్, రావుల శ్రీనివాస్, బచ్చనగోని నరసింహ, నక్క సిరియాల, కిషోర్, ఎడ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా

రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఇంటింటి ప్రచారంలో జితేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండానే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చల్మెడ గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలపై గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా అవసరాలను పట్టించుకోకుండా కమీషన్ల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దోసుకు తిన్నారని మండిపడ్డారు. మరోసారి కెసిఆర్ మాయమాటలు నమ్మి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. అసెంబ్లీలో అభివృద్ధి కోసం నిధులు అడగమంటే నిద్రపోయే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కావాలా ? ప్రతి సమస్య పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కావాల్నా ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల నాయకులు కొంక శంకర్ ముదిరాజ్, పగిళ్ల శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు కొంక చంద్రయ్య, కొంక రాము, యాంపల్ల మహేష్ యాదవ్ , గుండెబోయిన నరసింహ, పరమేశ్, రమేష్ యాదవ్, బొమ్మరగొని బాలయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండమీది యాదయ్య, పగిళ్ల యాదయ్య, గుండెబోయిన వెంకటయ్య రమేష్, రాజు, యాదయ్య లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

అవకాశవాదులను తరిమికొట్టండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుగా పనిచేసే సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గం అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న ప్రభుత్వాల మెడల్పు నుంచి నిధులు తీసుకొచ్చే ప్రజా నాయకులను ఎన్నుకున్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, వీరమల్లు, పగడాల కాంతయ్య, ఎట్టయ్య, వీరయ్య, యాదయ్య వెంకన్న ఉన్నారు.

కేటీఆర్ రోడ్‌షోకు వెళ్తున్న యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



దేవరకొండలో జరిగిన కేటీఆర్ రోడ్‌షో మీటింగ్‌కు వెళ్తూ ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఘటన గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పీఏపల్లి మండలం మల్లాయపాలెం గ్రామానికి చెందిన రమావత్ హనుమంతు, దేవిలీల కుమారు రమావత్ చిట్టి(18) గురువారం కేటీఆర్ రోడ్ షో మీటింగ్‌కు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో గల కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్ వద్దకు రాగానే అదే సమయంలో బైక్ పై మరో వ్యక్తి వరి కోత మిషన్ బ్లేడు తీసుకొని వెళ్తుండగా రోడ్ టర్నింగ్ వద్దకు రాగానే వరి కోత మిషన్ బ్లేడు చిట్టి మెడకు బలంగా తాకడంతో మెడ భాగానికి తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే యువకుడిని తోటి స్నేహితులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం యువకుడ్ని హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేస్తున్నాడు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ అన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ గురువారం నల్గొండ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగుతుందని ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోకుండా డబ్బులు మద్యం పంచి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కార మార్గం ప్రజా పోరాటాలే అని నమ్మి నిరంతరం రైతులు, కూలీలు, మహిళలు, మైనారిటీల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, జయశ్రీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీజీ సీట్లకు రేపు స్పాట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో పీజీ కోర్సులలో 2023-24 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్లను రేపు (25 శనివారం) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ సీపీజీఈటీ 2023 నిబంధనల ప్రకారం సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 13 సీట్లు, ఎమ్మెస్సీ జువాలజీ 24 సీట్లు, ఎంకాంలో 35 సీట్లు, ఎంఏ తెలుగులో 24 సీట్లు, ఎంఏ ఎకనామిక్స్ 43 సీట్లు, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 20 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. డిగ్రీలో 50 శాతం మార్కులు కలిగినవారు 3 పాస్ ఫోటోలు, 3 జతల జీరాక్స్ సర్టిఫికెట్లు, ఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రాయని వారు కూడా ఈ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు కోర్సు ఫీజుతో పాటు యూనివర్సిటీ ప్రాసెసింగ్ ఫీజు రూ.2100 చెల్లించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లలో చేరిన విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ వర్తించదని పూర్తి వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ

సూర్యాపేట

శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

అన్ని పార్టీల్లోనూ జంప్ జిలానీల బెడద

- లక్షల్లో చేతులు మారుతున్న డబ్బు
- రమేష్ రెడ్డి వర్గీయుల విచ్ఛిన్నం
- ఒక్క పూటలోనే పార్టీలు మారుతున్న వైనం
- ఆగమాగంగా మారిన రాజకీయాలు, విలువలు కోల్పోతున్న నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట



అన్ని పార్టీలలో జంపు జిలాని లతో అభ్యర్థుల తలబొప్పి కడుతోంది. ఉదయం ఒక పార్టీలో సాయంత్రం అయ్యే సరికి మరో పార్టీలో కనిపిస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారు. పలు పార్టీ పదవులు అనుభవిస్తున్న వారితోపాటు ప్రజా ప్రతినిధులు కూడా డబ్బుల మాయాజాలంలో పడి ప్రజలకిచ్చిన హామీలను విస్మరిస్తూ పార్టీలు మారుతున్నారు. అదేవిధంగా అభ్యర్థులు ప్రచారాలను పక్కన పెట్టి ఇతర పార్టీల అభ్యర్థుల వెంట ఉన్న ముఖ్య నాయకులకు డబ్బులతో ఎర వేస్తున్నారు. ఇందుకుగాను 5 నుండి 10 లక్షల వరకు డిమాండ్ పెరిగింది. ప్రధాన అభ్యర్థుల వెంట ఉన్న సమూహాన్ని బలహీన పరిచేందుకు ముఖ్య నాయకులను డబ్బుల ప్యాకేజీలు మాట్లాడుకున్నట్లు జిల్లా కేంద్రంలో కోడై కూస్తుంది. నాయకులు, ప్రజలతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా చాలా ఈజీగా డబ్బుల ఉచ్చులో పడి సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తూ పార్టీలు మారుతున్నారు. ఈరోజు వరకు నాయకుడు వెంటే ఉంటూ అతని కోసం ప్రాణాలు అర్పిస్తాం అంటూ ప్రగల్భాలు పలికిన వారంతా సాయంత్రం కాగానే భారీ ప్యాకేజీలతో పుచ్చుకొని జంప్ జిలానీలు గా ఇతర పార్టీలలోకి మారుతున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో జంపు జిలానీల బెడద అధికమైంది. పార్టీ మారుతున్న క్రమంలో జిల్లా రాజకీయాల అంతా ఆగమాగం గా మారుతున్నాయి. రాజకీయ నైతిక విలువలు ఘోరంగా మసక బారుతున్నాయి. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్ రెడ్డి వెంట పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొందరు కౌన్సిలర్లు పార్టీలు మారారు.వీరిలో గండూరి పావని కృపాకర్,నీలబాయ్ లింగానాయక్,అన్నేపర్తి రాజేష్ లు బిఎస్పీలోకి వెళ్లారు.అదేవిధంగా ఇండిపెండెంట్ గా గెలిచిన గండూరి రాధికా రమేష్ ఇటివలే బిఎస్పీలోకి వెళ్లిన తర్వాత తిరిగి వారం రోజుల్లోనే బుధవారం మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.యస్ లో చేరారు.ఇక బి.ఆర్.యస్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఇటివలే దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఏమైందో ఏమో కానీ రెండు రోజుల్లోనే తిరిగి మంత్రి సమక్షంలో బి.ఆర్.యస్ లో చేరడం ఆశ్చర్యం కలిగిస్తోంది.అదేవిధంగా కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా మౌనంగా ఉన్న రామ్మూర్తి డాక్టర్ కూడా మనస్సుని యూ టర్న్ తీసుకొని మంత్రి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇదిలావుండగా గతంలో బీజేపీ కౌన్సిలర్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో మంత్రి దాదాపుగా సియం రీలిఫ్ ఫండ్ నుండి 8 లక్షలు ఆ కుటుంబానికి ఇప్పించారు.ఆ తర్వాత వారు గత మున్సిపల్ ఎన్నికల సమయంలో బి.ఆర్.యస్ లో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టిక్కెట్ ఇవ్వడంతో పాటు ఖర్చులను కూడా మంత్రి సర్దుబాటు చేశారు.ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయన కొన్ని రోజులు పార్టీలోనే కొనసాగినప్పటికి అనూహ్యంగా ఆయన ఇటివలే బీజేపీ లో చేరడం అందర్నీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇకపోతే మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరావు గెలుపు కోసం పనిచేశారు.ఆ తర్వాత సంకినేని ఓటమి చెందడంతో కొన్ని రోజుల పాటు న్యూట్రల్ గా ఉన్న జుట్టుకొండ బి.ఆర్.యస్ లో చేరారు. పార్టీలో యాక్టివ్ గా ఉంటూ వచ్చిన ఆయన వారం క్రితం అమిత్ షా సమక్షంలో తిరిగి బీజేపీ లో చేరారు.ఇక కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగ పడిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి కి అధిష్టానం నచ్చజెప్పి నల్గొండ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆయన మనసు మార్చుకుని అభ్యర్థి దామోదర్ రెడ్డి విజయం కోసం పని చేస్తానని తన నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రకటించిన విషయం విదితమే. దీంతో అప్పటివరకు ఆయన వెంట తిరిగిన వారిలో కొందరు దామోదర్ రెడ్డి చెంతకు చేరగా మరికొందరు బి.ఆర్.యస్ లోకి వెళ్లారు.ఇక మిగిలిన అరకొర మంది సందిగ్ధంలో ఉండగా మిగిలిన వారంతా కూడా రమేష్ రెడ్డి వెంటే ఉంటూ దామోదర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.ఈ రకంగా రమేష్ రెడ్డి వెంట ఉన్న వారంతా ఒక్కొక్కరుగా చే జారుతూ చిల్లం... కల్లం గా మారారు. దీంతో రమేష్ రెడ్డి వర్గం మొత్తం విచ్చినం దిశగా సాగుతుంది.ఇక కొందరు మాజీ కౌన్సిలర్లు బి.ఆర్.యస్, బిఎస్పి, కాంగ్రెస్ లోకి మారుతున్నారు.వీరే కాకుండాకొందరూ సర్పంచ్ లు,ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు కూడా అప్పటికప్పుడు పార్టీలు మారుతూ విలువలను దిగజారుస్తున్నారు.ఇదిలావుండగా కొందరు ప్రస్తుత కౌన్సిలర్లు ఆయా పార్టీలో నాయకుడి తీరు నచ్చక పార్టీ మారుతుండగా మరికొందరు మాజీ కౌన్సిలర్లు మాత్రం తమ పని తీరు బాగున్నా గత ఎన్నికల్లో టిక్కెట్ రాకపోవడంతో పార్టీలు మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈ రకంగా నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు అనూహ్యరీతిలో తారుమారవుతున్నాయి. ప్యాకేజీలకు కక్కుర్తిపడి నాయకులు ,ప్రజా ప్రతినిధులు ఇలాంటి చర్యలకు పాల్పడు తుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నియోజకవర్గంలో ఇలాంటి జంపు జిలానిలు పార్టీలు మారడం లాంటి పరిణామాలు కనిపించేవి కాదని.. కాగా కొంతమంది అభ్యర్థులు చేయబట్టి ఇలాంటి నీచ సంస్కృతి, సంప్రదాయాలతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారనే విమర్శలు జిల్లాలో నెలకొన్నాయి.

అప్రమత్తంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

- సూర్యాపేట,లో కమిషనింగ్ ప్రక్రియను పరిశీలన
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్ /కోదాడ



అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంత్రాల కమిషన్ ప్రక్రియ అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు అన్నారు.గురువారం సూర్యాపేట పట్టణం లోని ఏఎంసీ మార్కెట్ యార్డ్,కోదాడ లోని ఏ యమ్ సియార్డ్‌లలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ, సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 మంది అభ్యర్థులు, కోదాడ లో 34 మంది ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారని, అదనపు బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు.సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు, కోదాడ లో 296 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25% అదనంగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో రిజర్వ్ తో కలపి 676 బ్యాలెట్ యూనిట్లు, 338 కంట్రోల్ యూనిట్లు, 379 వివిప్యాట్ లు, కోదాడ లో రిజర్వ్ తో కలిపి1110 బ్యాలెట్ యూనిట్లు 370 కంట్రోల్ యూనిట్లు 414 వివిప్యాట్ లు కమిషనింగ్ చేయడం జరుపుతున్నారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను కమిషన్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కమిషనర్ ప్రక్రియ మొత్తం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు కూడా పరిశీలిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళ కాలేజీ నందు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగులతో కలెక్టర్ ముచ్చటించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది వారు వినియోగించుకుంటున్న పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఆర్వో సూర్యనారాయణను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ,ఆర్ ఓ లు విరబ్రహ్మ చారి, సూర్యనారాయణ, ఎ ర్ ఓ శ్యామ్సుందర్ రేడ్డి , సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లు లక్ష్మీని గెలిపించండి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం పొనుగోడు కీతవారి గూడెం గ్రామంలో గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ అవినీతికార కాంగ్రెసును అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలను ఓడించి ప్రజల కోసం పనిచేసే మల్లు లక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు,ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు , మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య, శాఖ కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, మట్టయ్య, వెంకటప్పయ్య సైదులు, ఎల్లవుల నారాయణ, పెండెం ధనమూర్తి, జుట్టుకొండ వీరస్వామి, వీర రాఘవయ్య, రేవూరి పద్మ, లక్ష్మమ్మ, హుస్సేన్, ముత్యాలమ్మ, ఎల్లమ్మ నాగరాజు పాల్గొన్నారు

మట్టిపల్లి సైదులను గెలిపించాలి

నవతెలంగాణ-చిలుకూరు

మట్టిపల్లి సైదులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటె చిన్న రాములు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఇంటింతజ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి మట్టిపల్లి సైదులు అన్నారు. మట్టిపల్లి సైదులుకి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నిరంతరం ఎస్సీ, ఎస్టీల బీసీల ప్రజల పక్షాన పోరాడుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారసాని వెంకటేశ్వర్లు బత్తిని అలివేలు వెంకటయ్య వై లింగయ్య పిల్లి వీరమల్లు గట్టు లింగయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి గెలిపించండి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ,కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 14 15 వార్డులలో ఇంటి ఇంటికి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు .శాసనసభ వేదిక మీద ప్రజా సమస్యల చర్చ నామమాత్రంగా జరుగుతుందన్నారు. అధికార ప్రతిపక్ష సభ్యులు పరస్పర నిందారోపణలు తిట్లకు నివేదికగా అయ్యిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళిస్తున్నారని, రాష్ట్రంలో కార్మికుల సమ్మెలు, ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాటం వ్యవసాయ కార్మికులు రైతులు, వృత్తిదారులు, మహిళల పోరాటంలో సిపిఎం అగ్ర భాగాన ఉందనన్నారు. ప్రజల కోసం నిలబడే కమ్యూనిస్టులని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని మలు లక్ష్మినిసుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, కుంకు తిరుపతయ్య, పాతూరు శ్రీనివాసరావు, నీల రామ్మూర్తి ,బంకు శీను, ఎడ్ల సైదులు, గుర్రం యేసు, ఆనగంటి మీనయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఆకర్షించే బీఆర్ఎస్‌లో చేరికలు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షించి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఆ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని టిక్యా తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి కాదరికిషోర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ మండల నాయకులు భూ రెడ్డి సంజీవరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్ బత్తుల విజయ్ కుమార్, తాడూరి లింగయ్య ,నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- ఎస్సై ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడ తాయన్నారు. అదేవిధంగా క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ జెండాను ఎగరవేసి, క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ విజ్జి, మేనేజర్ సిస్టర్ అలేసియా, సిస్టర్ హెలెన్, సిస్టర్ జ్యోతి, సిస్టర్ మరియ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బోనగిరి సోమన్న, పేరెంట్స్ కమిటీ మెంబర్ యాకూబ్, స్టాఫ్ సెక్రటరీ అనిత, పి ఈ టి శంకరయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్

నవతెలంగాణ-మోతే

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మండలంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 19 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పిఓ పి రాధా తెలిపారు ఆర్ ఓ నెంబర్ ఒకటిలో 12 మంది ఓటర్లు ఆర్ ఓ నెంబర్ రెండు లో అయిదుగురు వికలాంగులు వృద్ధులు ఓటు వేసినట్లు తెలిపారు.

తుంగతుర్తి అభివృద్ధి కిషోర్ తోనే సాధ్యం



నాగారం: తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిషోర్ కుమార్ తోనే సాధ్యమవుతుందని డి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ య నాల నరసింహారెడ్డి అన్నారు గురువారం డీకొత్తపల్లి గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 వ తారీకు జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సం పేట అశోకు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవ చేస్తున్న.. ఆశీర్వదించండి



● ఎన్నికల ప్రచారంలో నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర సాధకుడు సీఎం కేసీఆర్ నేతృత్వంలో సకల జనుల సంక్షేమానికి భరోసా ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని బంగారి గడ్డలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల ప్రజలు గౌరవప్రదంగా ఉండడానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే మిర్యాలగూడ మున్సిపాలిటీలో సంత్‌సేవాలాల్ భవనం, అంబేద్కర్ భవనం, మహాత్మ జ్యోతిబాపూలే భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతివార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి సౌకర్యాలు మెరుగుపరచడం జరిగిందన్నారు వివిధ కుల సంఘాలకు, అసోసియేషన్లకు స్థలాలను ఉచితంగా కేటాయించడం జరిగిందన్నారు. నల్లగొండ బైపాస్ జంక్షన్, రాజీవ్‌చౌక్, సుందరయ్య జంక్షన్, ఈదులగూడ బైపాస్ హనుమాన్‌పేట సై ఓవర్, తడకమళ్ల క్రాస్‌రోడ్స్ వద్ద అభివృద్ధి పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. గత పదేళ్లగా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి ఒక్కసారి పరిశీలించుకోని తనను మూడోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించడానికి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు



భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు నాయకులు కుర్ర చైతన్య మస్తాన్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటిముందు అభివృద్ధిని చూసి ఓటేయండి

● ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

● ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్



కంటి ముందు అభివృద్ధి చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.గురువారం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఐదు ఏండ్లుగా నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందన్నారు.నేడు తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ అమలుకానీ హామీలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఆగమవుతామన్నారు. ఈ సారి జరిగే ఎన్నికలు ఒక లోకల్ నాన్ లోకల్ మధ్య అన్నారు. నియోజకవర్గ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు. దళిత బంధు నియోజకవర్గంలో అందరికీ అమలు చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పార్ట్ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, ఆయా వార్డుల కౌన్సిలర్ లు జ్యోతి శ్రీనివాస్ యాదవ్ , కోట మధుసూదన్, తిపురిశెట్టి సుశీల రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా ప్రకాష్, ఆలేటి సత్యనారాయణ, యాద సుధాకర్, నరేష్, సత్యనారాయణ, వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమం

● నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం పెరుగుతుందని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని సుంకనపల్లి, వెలిమినేడు, గుండ్రంపల్లి గ్రామాలలో గురువారం నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందిస్తామని అన్నారు . నీళ్ల ,నిధులు ,నియామకాలు కోసం ఏర్పడిన తెలంగాణలో బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం రాలేదని అన్నారు .బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకున్నదని అందుకే ఏ గ్రామానికి వెళ్లిన స్థానిక నాయకుల పై తనపై విమర్శలు చేస్తున్నడని అన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి వేముల వీరేశం ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. వివిధ గ్రామాల నుండి సుమారు 200 మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వేముల వీరేశం సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాటం వెంకటేశం, సిపిఐ నాయకులు లొడంగి శ్రావణ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, వేలిమినేడు సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, బొంగోని చెరువు సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, ఆవుల ఐలయ్య, నాగమచారి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. గురువారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల, పట్టణ సమావేశం అక్కినేపల్లి సైదులు, చెన్నబోయిన నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల పై పోరాడే సిపిఐఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి చట్ట సభలకు పంపడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగుతుందన్నారు. ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా ప్రజా సమస్యలన్నీ కూని చేస్తున్నాడన్నారు. నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారం మార్గం ప్రజా పోరాటాలే అని నమ్మి నిరంతరం రైతులు, కూలీలు, మహిళలు, మైనార్టీల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్న బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటే పాక వెంకటేశ్వర్లు, నాయకులు ఏ సైదులు, కొప్పుల అంజయ్య, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, లక్ష్మణరావు, ఒంటెపాక కృష్ణ, ఆదిరాల దుర్గారావు, బి ఇందిరా, లక్ష్మీనరసు, ఎస్ శ్రీను, పరమేశు, జి లక్ష్మి, ఏర్పుల తాజేశ్వర్, బిక్షం రెడ్డి, వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఆలయాలకు పునర్వైభవం

● బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వేంల



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని , రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ వారి వారి మత ఆచారాలకను గుణంగా ప్రభుత్వ మే పండుగలను నిర్వహించిన ఘనత దేశం లో కేసీఆర్ ప్రభుత్వానిది మాత్రమే అని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతీ,సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచన మన్నారు. గురువారం మండలంలోని మోదిన్ పురం గ్రామంలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు..ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికి అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక అన్ని మతాల కు , కులాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వమే స్వయంగా అన్ని పండుగలను నిర్వహించడం దేశం లో మరెక్కడా లేదన్నారు. ఇదంతా తెలంగాణ ప్రజల పై ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉన్న ప్రేమ అని కొనియాడారు. గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ నంద్యాల జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ నూకల రేణుక రమేష్, ఉట్కూరి సైదులు, బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని 31వ వార్డుకు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు లక్ష్మీబాయి 50 మంది కార్యకర్తలతో కలిసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పదవిలో లేకున్నా ప్రజలకు చేస్తున్న సేవలను చూసి ఆకర్షితులై ఆయన జనాదరణ పొందిన నాయకుడని, భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజహార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ రషీద్ హుస్సేన్, ఎండి ఆబిద్ అలీ, ఎండి.ఎజాజ్, ఎండి.అబ్బాస్, వినయ్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

● మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి మండలంలోని నర్సింహులగూడెం, జాన్ తండా , రాందాస్ తండా, పెద్దాపురం, తిరుమలగిరి, మల్లపురాజుపల్లి తుంగ పాడు, గౌరారం, స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపాట్ ,నెవిల్లగూడెం, దామెర, నేరెళ్లపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉప ఎన్నికల్లో గెలిచిన సంవత్సర కాలంలోనే రూ.570 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మిస్తున్న లక్ష్మనాపురం, చర్లగూడెం ప్రాజెక్టులు పూర్తి కావాలి అంటే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, మునుగోడులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి



● మంత్రి జగదీశ్ రెడ్డి సతీమణి సునీత ఇంటింటి ప్రచారం

సూర్యాపేట: నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసిన జగదీశ్ రెడ్డి ని మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించి ఆశీర్వదించాలని మంత్రి సతీమణి సునీత తెలిపారు.గురువారం స్థానిక 35 వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ తో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల హయాం లో అభివృద్ధి కి నోచుకోని సూర్యాపేట ను కనీవినీ ఎరుగని తీరులో జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ళ ముందు సాక్షాత్కరిస్తుందని పేర్కొన్నారు. గత లో ఓటు వేసిన ఎమ్మెల్యేకు ఇక్కడ అభివృద్ధి పనులు చేయడం చేతగాక, ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.బీజేపీని నమ్మితేమోసపోతమని కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస పడుతం అన్నారు. మీ ఇంటి బిడ్డగా జగదీష్ రెడ్డి ని ఆశీర్వదించి సూర్యాపేట అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు.

ఆలేరు ఎమ్మెల్యే బెదిరింపులకు లొంగేది లేదు

- సీపీఐ(ఎం) సర్పంచ్ పై విమర్శలు తగదు
- నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి బెదిరింపులకు సీపీఐ(ఎం) లొంగేది లేదని యాదగిరి గుట్ట మండలం పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు పై ఆమె చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు.గురువారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు తమ విధి విధానాలను ప్రజలకు తెలుపుతూ గెలిపించాలని కోరుతారని ఆలేరు ఎమ్మెల్యే మాత్రం సీపీఐ(ఎం) సర్పంచ్ ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడడం ఆమె



దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.పార్టీ ద్వారా ఎన్నికైన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి పోరాటాల ఉద్యమాల ద్వారానే కృషి చేశారన్నారు.దాతలు సాయంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్ కు సహకరించకుండా స్థానిక ఎమ్మెల్యే సీపీఐ(ఎం)నే టార్గెట్ చేయడం దుర్మార్గమన్నారు. చిన్న చిన్న విషయాలకు కూడా ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు .అభివృద్ధి పై మాట్లాడటం మానేసి విమర్శలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు..తక్షణం సీపీఐ(ఎం) సర్పంచ్ పై చేసిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆలేరు అభివృద్ధిపై గొంగిడి సునీత మహేందర్రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు .అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీశారు. నూతన మండలంలో చేపట్టాల్సిన కార్యకలాపాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు.ఇప్పటికైనా తాను చేసే పనులను ప్రజలకు చెప్పి గెలవాలని, సీపీఐ(ఎం)పై విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు .ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మంగ నరసింహులు ,మండల కార్యదర్శి బబ్బురి పోయేట్టు సర్పంచ్ భీమగాని రాములు , పెద్దకందుకుర్ శాఖ కార్యదర్శి కాలే స్వామి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ అభివృద్ధి అంతా జానారెడ్డి చేసిందే

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర



నాగార్జున సాగర్ నియోజకవర్గం లో కంటికి కనిపిస్తున్న అభివృద్ధి అంతా మాజీ మంత్రి జానారెడ్డి హయాంలోనే జరిగిందే తప్ప బిఆర్ఎస్ పాలనలో ఏమీ జరుగ లేదని కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నీమానాయక్ తండా, చింతపల్లి ప్రచారంలో మాట్లాడారు. పదేళ్లలో కేసీఆర్ ఇచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ప్రజలను నమ్మిచి మోసం చేసి మళ్ళీ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని వస్తుండని విమర్శలు చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే తప్ప బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని అన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల అకాంక్షలు నెరవేరలేదని తెలిపారు. పేదల ప్రభుత్వం రావాలంటే దొరల రాజ్యం కులాలి. ఇవి దొరల తెలంగాణకు, ప్రజల తెలంగాణా కు మధ్య జరుగుతున్న ఎన్నికలని ప్రజలే తీర్పు ఇస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అని అన్నారు.ఆ నలుగురి ఉద్యోగం ఊడకొడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.ఇందిరమ్మ పథకాలు రావాలంటే బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ పాలన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, సుందర్ రెడ్డి, పెదగూడెం ఉపసర్పంచ్ చందా నాగిరెడ్డి, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, ఎంపిటిసి జ్యోతి కృష్ణ, రమేష్ చంద్ర రాథోడ్, నారాయణ, దయాల లక్ష్మి పవన్, పోశం కోటిరెడ్డి, నులక శోభా రమణ రెడ్డి, వదిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాహుల్ ఉన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ఎజెండా

- బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే కేసీఆర్ ఎజెండా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని జంగారెడ్డి పల్లె, ఎం తుర్కపల్లి మొగిలి పాక, వెల్వర్తి, కెర్చిపల్లి, మొగిలిపాక గోలిగూడెం, సుంకిశాల, మల్లెపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు మంగళ హారతులతో, కోలాట బృందం మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కులాల వారిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఎన్నో పనులు పూర్తి చేసుకున్నామన్నారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి పూర్తి చేసుకుందామన్నారు. మొగిలి పాక, కెర్చిపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా యువకులు, దళితులు ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని దళిత బంధు పార్టీలకతీతంగా ఇవ్వాలని యువకులు నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు వారిని చెదరగొట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, వంగాల వెంకన్న,పైళ్ల రాజవర్ధనరెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి,చిట్టెడి జనార్దన్ రెడ్డి,శివరాత్రి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-తుర్కపల్లి



రేపు యాదగిరిగుట్ట మండలంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..రేపు యాదగిరిగుట్ట మండలంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,మోహన్ బాబు నాయక్, తుర్కపల్లి మండల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోముల వెంకటేష్, జిల్లా నాయకుడు వెంకటేష్ యాదవ్ ,నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

నిరుపేద అభ్యర్థిని.. ఒక్కసారి అవకాశమివ్వండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజా సమస్యలపై గుంతెత్తి పోరాడే నిరుపేద అభ్యర్థి నైనా తనకు ఓటేసి గెలిపించాలని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురం,వేణుగోపాలపురం,కరివిరాల,కేశవాపురం, రామచంద్రాపురం, కోడిపుంజులగూడెం, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, రామాపురం, తెల్లబెల్లి,నడిగూడెం గ్రామాలలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల, కర్షకుల, బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలం మెత్తుతారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు అవుతున్నా నేటికీ పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు.దానికి ప్రధాన కారణం ప్రజలు కమ్యూనిస్టు పార్టీలు ఎన్నుకోకపోవడం మూలంగా పేదల బ్రతుకులు మారట్లేదు అన్నారు. పేదల బతుకులు మారాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థి అయిన తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు ,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి బెల్లం కొండా సత్యనారాయణ, రైతు సంఘంజిల్లా నాయకులు షేక్ సైదా,బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు,ఆరె రామకృష్ణారెడ్డి,షేక్ సైదా, హుస్సేన్, మండల కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి,ఏనుగుల వీరాంజనేయులు, కోరుట్ల శీను, బొడ్డు వెంకటనారాయణ, రేఖ తిరపయ్య, సంపతి పిచ్చయ్య, కందుల సంజీవ, కిన్నెర వెంకన్న, మొక్క జీడయ్య, షేక్ మస్తాన్, కేశ గాని భద్రయ్య, వేముల రాములుపసుపులేటి వెంకటేశ్వర్లు,నాగమణి,భద్రమ్మ,కన్నెబోయిన సైదులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు ఘన సన్మానం

చిట్యాలటౌన్: చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి హాకీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి శాలువ తో ఘనంగా సన్మానించారు. వారు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాముకు అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ చట్టం రక్షణకు పోరాడుతున్న సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అనాజిపురం, రెడ్డి నాయక్ తండా, పచ్చర్లబోర్డు తండా, జమ్మాపురం, కూనూరు, కాచారం, బాలంపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ సీపీఐ(ఎం) వామపక్షాల పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని దానిని నివారించడంలో



కెసిఆర్ ప్రభుత్వం కూడా విఫలమైందని విమర్శించారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా ఆనాడు అనాజిపురం ప్రాంత రైతాంగం కోసం బునాదిగాని కాలువ ఏర్పాటు చేశారన్నారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా సరిగా ఇవ్వలేదన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే బునాది గాని కాలువను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామని, రైతులకు ఇవ్వవలసిన నష్టపరిహారం కోసం పోరాడుతామని తెలిపారు. సీపీఐ(ఎం) సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,నాయకులు కడారి కృష్ణ, ముచ్చపతి బాలయ్య, ముత్యాలు, గంటపాక శివ, బొల్లెపల్లి కిషన్,పాండు, బొల్లెపల్లి స్వామిలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

ఉమ్మడి రాష్ట్ర కోశాధికారి రఘుపాల్

నవతెలంగాణ-భువనగిరి



సీపీఐ(ఎం) అభ్యర్థులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం ఉమ్మడి రాష్ట్ర కోశాధికారి రఘుపాల్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల తరుపున పనిచేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ, మునుగోడు అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి ,నకిరేకల్ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు లతో పాటు రాష్ట్ర వ్యాపితంగా పోటీచేస్తున్న సీపీఐ(ఎం),వామపక్ష అభ్యర్థులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నదని తెలిపారు. పార్లమెంట్ లో కార్మిక చట్టాల పై చర్చ జరిగిన ప్రతి సందర్భంలో కార్మికుల తరుపున పోరాడింది సీపీఐ(ఎం)నే అని తెలిపారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి చట్టసభకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య,జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్,పోతరాజ్ జహంగీర్, దేవేందర్ రెడ్డి,నరసింహ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాం'

నవతెలంగాణ-తుర్కపల్లి



గొల్ల కురుమలను వేరు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకుడు పూలపల్లి వెంకటేష్ యాదవ్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రంలో నిర్వహించిన యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి యాదవకురానికి చెందిన ఎంపీటీసీని పిలవకుండా బీఆర్ఎస్ నాయకుల్ని పిలిపించి సమ్మేళనం నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు. గొల్ల కురుమల అన్నదమ్ములుగా ఉంటున్నామని అట్టి వారిని విడదీయాలని చూస్తున్నారని ,వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన కృష్ణమూర్తి, గంధ మల్ల బొంత రాములు, బాలు యాదవ్, మహేందర్ యాదవ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ తోనే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు కంచర రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు మరింత పనిచేసే పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీడీపీ పట్టణ అధ్యక్షునిగా కొనసాగతున్న రాచర్ల నరసింహులు, బీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, భోగ సంతోష్ ఇతర నాయకులు గురువారం ఉమ్మడి డీసీసీబీచైర్మెన్ గొంగిడి. మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు పుట్ట. మల్లేష్, కౌన్సిలర్ దాసి. నాగలక్ష్మి సంతోష్,వార్డు అధ్యక్షుడు. నారాయణ సిద్ధరాములు,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్. బాలస్వామి,మాజీ సర్పంచ్‌లు మురళి,సంతోష్, పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ పత్తి. వెంకటేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ కౌన్సిలర్ బేతి. రాములు, .రమణారెడ్డి, మదర్, చింతకింది సిద్దులు, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్లు కటకం బాలరాజ బాసాని ప్రశాంత్ పాల్గొన్నారు.

వలిగొండరూరల్: కంచన పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈరపాక నరేష్, ఈర పాక సురేష్, చిట్యాల అనిల్ చిట్యాల లెనిన్,చిట్యాల జనార్దన్, కుందారపు నరేష్ లు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, డేగల పాండు యాదవ్, మొగుళ్ల శ్రీనివాస్, చిట్యాల మల్లేష్, శివ, రాజు, నరసింహా, లు పాల్గొన్నారు

కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్ గురువారం



నాడు కలెక్టరేటు లోని కంట్రోల్ రూమ్ సందర్శించి సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా వచ్చిన ఫిర్యాదులను, వాటిని పరిష్కరించిన తీరును, రిజిష్టర్ల నిర్వహణను పరిశీలించారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైవల్, వీడియో వీవింగ్ టీముల ట్రాకింగ్, కంట్రోల్ రూమ్ సందర్శించి టీముల పనితీరును పరిశీలించారు.

రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-రాజాపేట

నేడుయాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజపేట మండలం నుంచి భారీ ఎత్తున మండల ప్రజలు తరలి రావలసిందిగా మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ,సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య కోరారు.ఈ కార్యక్రమంలోసిపిఐ సీనియర్ నాయకులు గంధ మల్ల రాజయ్య ,రచ్చ నర్సింలు ,సింగారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి రామ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఇస్తారి మాజీ ఎంపిటిసి పిట్టల జయరాములు, మాజీ అధ్యక్షుడు నరసింహులు ,సీనియర్ నాయకుడు పారుపల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం బహదూర్ పేట నుండి మాఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి . రాములు , వట్టిపల్లి. వెంకటేష్, వట్టిపల్లి రాజు , ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల సిద్దులు, వట్టిపల్లి.సిద్ది మల్లయ్య, పేరపు. సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: 31వ వార్డుకు చెందినబానోతు లక్ష్మీబాయి 50 మంది కార్యకర్తలతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పదవిలో లేకున్నా ప్రజలకు చేస్తున్న సేవలను చూసి ఆకర్షితులై ఆయన జనాదరణ పొందిన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ డిసిసి ప్రధాన కార్యదర్శి మజహార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ రషీద్ హుస్సేన్ ఎండి ఆబిద్ అలీ ఎండి ఎజాజ్ ఎండి అబ్బాస్ వినయ్ రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

రోడ్‌షోను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఈనెల 26న భువనగిరిలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని కోరుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నిర్వహించే రోడ్ షో ను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం కోరారు.మండలంలోని గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం బ్రహ్మచారి అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్‌కు పార్టీ శ్రేణులు, లౌకికవాద శక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం లక్ష్మయ్య, ముక్కల పున్నమ్మ ,రమేష్, కిష్టయ్య, గూదే ఎల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

కుంభం గెలుపు కోరుతూ ఏఎన్ఆర్ పాదయాత్ర

నవతెలంగాణ-వలిగొండరూరల్



భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఎలిమినేటి నారాయణ రెడ్డి పహిల్వాన్ పురం గ్రామం బొడ్రాయి దగ్గర నుండి వలిగొండ రేణుక ఎల్లమ్మ గుడి వరకు సుమారుగా 300ల మందితో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర నిర్వహిస్తున్న నారాయణరెడ్డి కి నాతాళ్ళగూడెం గ్రామ సర్పంచ్ ఉలిపె మల్లేశం, పల్సం బాలరాజు శాలువాతో సన్మానించారు. మండల కేంద్రం చేరుకున్న పాదయాత్రలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పహిల్వాన్ పురం గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు శ్రీకాంత్, ఉపసర్పంచ్ బండారి నరేష్, సామ వెంకట్ రెడ్డి, రేపాక రమ, బండారి అనిత, సీనియర్ నాయకులు కొలను రవీందర్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి వనగంటి రమేష్, రేపాక శ్రీనివాస్, బొడ్డుపల్లి నాగరాజు, రాజీవ్ బాలకృష్ణ, వనగంటి జాంగిర్, బండారు సాయి,అఖిల్, జలంధర్ రెడ్డి, బండారి సుధీర్, గుర్రం శేఖర్ రెడ్డి, గుర్రం కొండల్ రెడ్డి, వట్టిపల్లి మల్లేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల సమస్యల కోసం పోరాడే వారికే పట్టం కట్టండి



నవతెలంగాణ-వలిగొండరూరల్

రాజకీయ పదవులతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహని గెలిపించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం పులిగిల్ల గ్రామంలో కొండమడుగు నరసింహ గెలుపును కోరుతూ ఇంటింటి సిపిఐ(ఎం) నిర్వహించారు. . భువనగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు వేముల ఆనంద్, వేముల అమరేందర్, మామిడి సురేష్, వేముల టెండూల్కర్, సందెల శ్రీకాంత్, వేముల అనిల్, జ్యోతిబస్, బొడ్డు బిక్షపతి, వేముల నరసింహ, వేముల ప్రవీణ్, ప్రశాంత్, జయసూర్య,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-భువనగిరి



బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గం లో గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి తెలిపారు. గురువారం భువనగిరి పట్టణంలోని 17వ వార్డు గంజ్ లో బిఆర్ఎస్ గెలుపుకై స్థానిక కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్,వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి ,డైరెక్టర్ జిల్లా వెంకటరమణ ,మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ ,నాయకులు మందడి జితేందర్ రెడ్డి ,నువ్వుల సత్యనారాయణ ,సిద్ధుల పద్మ ,శీలం క్రాంతి రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీపీ ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మద్దతుగా గురువారం ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, స్థానిక సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ తో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న బత్తిని స్వరూప రాణి, జమ్మాపురం మహిళా అధ్యక్షురాలు పసల ప్రసన్న కుమారి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్ గౌడ్, వార్డు సభ్యులు జిట్టా అనిత అశోక్ రెడ్డి, బత్తిని నరేష్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ కంబాలపల్లి రఘు, ఉపాధ్యక్షుడు ఎల్లంల మధు, సీనియర్ నాయకులు సురూపంగ నరసింహ, కంబాలపల్లి బిక్షపతి, సుర్పంగా కిష్టయ్య, వంశీ, నానంచర్ల ప్రకాష్, ఎల్లంల చంద్రపాల్ యాదవ్‌పాల్గొన్నారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

ప్రలోభాల పర్వం..!

మొదటిపేజీ తరువాయి...

సంతోషపర్చుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో మహిళలకు 200 పురుషులకు 300 ఇస్తుండగా కొన్ని నియోజకవర్గాలలో ?100 చొప్పున జనాలకి ఇచ్చి పార్టీ తరపున ప్రచారం చేయించుకుంటున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో ఒక్కొక్క పార్టీకి ఒక్కోసారి ప్రచారం చేస్తూ పొట్ట నింపుకుంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలోనే అభ్యర్థులు ఖర్చు చేస్తారని ఆ తర్వాత తమకు పట్టించుకోరని అందుకే ప్రచారంలో అన్ని పార్టీలకు సహకరిస్తున్నామని పెయిడ్ ఆర్టిస్టులు పేర్కొంటున్నారు. అన్ని పార్టీలకు తిరుగుతామని ఓటు మాత్రం తాము అనుకున్న వారికి వేస్తామని బహిరంగంగానే చెప్తున్నారు. అభ్యర్థులు ప్రతిరోజు వాళ్లను తిప్పుకుంటూ వాళ్ళను ఓట్ల గా మార్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఓటుకు నోటు ఇచ్చేందుకు ప్రణాళిక

ఓటుకు నోటు ఇచ్చేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు ఇప్పటికే సిద్ధమయ్యారు ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓట్లుకు నోటు ఇచ్చి ఓట్లు వేయించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఆయా నియోజకవర్గాలలో కనీసం లక్ష నుంచి లక్షా 50 వేల ఓట్ల వరకు కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. కొన్ని నియోజకవర్గాలలో ఓటుకు వేయి నుంచి 2000 వరకు ఆర్థిక బలం ఉండి ప్రధాన పోటీ ఉన్న అభ్యర్థుల నియోజకవర్గాలలో రూ.2000 నుంచి 5000 వరకు ఓటుకు ఇచ్చేందుకు కూడా వెనకాడకుండా ప్రణాళిక తయారు చేస్తున్నారు. దీనికోసం ఆయా గ్రామాలలో, వాడల్లో ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు భారీ ఎత్తున డబ్బులను తరలించారు. ఓట్లకు నోట్లు ఇచ్చేందుకు ప్రత్యేకంగా తమకు నమ్మకస్తులైన అనుచరణ గణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారికి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ జరిగే రోజుకు ముందు రోజు డబ్బులు పంపిణీ చేసేందుకు ప్రణాళిక చేసుకున్నారు. అధికార బీఆర్ఎస్ అయితే ప్రతి వందమందికి ఒక ఇన్‌చార్జిని నియమించి ఆ వంద మందికి డబ్బులు పంపిణీ చేసేలా అన్ని ఏర్పాటు చేసుకున్నారు. పోలింగ్‌కు చివరి రెండు రెండు రోజులు అన్ని నియోజకవర్గాలలో కోట్లాది రూపాయల డబ్బు చేతులు మారనుంది.

అభ్యర్థుల బలాబలాలపై జనాల్లో చర్చ

ఎన్నికల తేదీ గడుపు దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులతో పాటు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఓటర్లకు కూడా టెన్షన్ నెలకొంది. ప్రస్తుతం ఏ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ఉంది..? ఏ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకత ఉంది..? భవిష్యత్తులో సమీకరణం ఎలా మారుతాయి..? డబ్బు పంపిణీ ఎలా జరుగుతుంది..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నలుగురు కూడినచోట ఎన్నికల ఫలితాలు బలబలాల పైనే చర్చలు చేసుకుంటున్నారు. ఎవరు గెలిచే అవకాశం ఉంది... ఎవరికి ఎక్కువగా అవకాశం ఉంది... ఎవరి పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉంది ఎవరి ఓట్లు ఎవరికి పడతాయి దీనివల్ల ఎవరెవరికి లాభనష్టాలు ఉంటాయి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకుంటున్నారు. ఎన్నికలకు చివరి రెండు రోజుల్లో ఏ అభ్యర్థి ఓటుకు ఎంత పంచుతారు అనే అంశంపై కూడా ప్రధానంగా చర్చ నడుస్తుంది. ఓటుకు నోటు ఇస్తేనే గెలుపు అవకాశాలు ఉంటాయని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఆయా అభ్యర్థుల ప్రచారాలపై చర్చించుకుంటూనే గెలుపు ఓటములపై అంచనాలు వేస్తున్నారు.

ఆలేరులో.. ద్విముఖ పోరు

మొదటిపేజీ తరువాయి...

11862 ఓట్లు , బీజేపీకి5000 ఓట్లు వచ్చాయి. సునీత మహేందర్ రెడ్డి32 వేల తేడాతో గెలుపొందింది. ప్రస్తుతం 2లక్షలా 33 వేలా 256 ఓట్ల గాను ముక్కోణపు పోటీ ఉండడంతో ఏ అభ్యర్థి గెలవాలన్న లక్షకు పైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో బీజేపీ ప్రభావం చూపలేకపోయింది. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఆ పార్టీ ప్రభావం చూపుతోందా ఒకవేల ప్రభావం ఉంటే ఆ ఓట్లు ఇద్దరు ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో ఎవరికి నష్టం చేకూరుస్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది.

సునీతమ్మ గెలుపునకు మహేందర్ రెడ్డి ఎత్తులు

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గత రెండు ఎన్నికల్లో గెలుపొందేందుకు ఆమె భర్త డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రముఖ పాత్ర వహించారు. ప్రస్తుతం హ్యాట్రిక్ సాధించేందుకు ఆయన ఎత్తులు వేస్తున్నారు. ఇప్పటికే కులాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో ఇతర పార్టీల నుండి వేల మందికి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. పార్టీ నాయకులు అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రచార రంగంలోకి ముందుకు వెళ్లేలా కృషి చేస్తున్నారు.మండలాలు గ్రామాల నాయకుల మధ్య ఉన్న విభేదాలను ఇప్పటికే పరిష్కరించారు.ఆలేరులో సీఎం సభ గుట్టలో కేటీఆర్ సభలో సక్సెస్ వెనక మహేందర్ రెడ్డి ప్లానింగే కారణం 27న బొమ్మలరామారంలో మంత్రి హరీశ్‌రావు సభ కూడా జరగనుంది. గతంలో వచ్చిన 94 వేల ఓట్ల గాను నూతనంగా చేరిన నాయకులతో బీఆర్ఎస్ ఓట్ బ్యాంకు పెరిగిందని భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

సామాజిక సేవలు,బీసీ ఎస్సీ మైనార్టీ వర్గాలపై ఐలయ్య ఆశలు

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్‌తో చేస్తున్న సామాజిక కార్యక్రమాలతో పాటు వెనుకబడిన తరగతుల కు చెందినవాడైనందున బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లపై కూడా భారీ ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీగా ఐలయ్య ఒక్కడే ఉండడంతో అధిష్టానం కూడా ఆలేరులో ఆయన గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. గత రెండు ఎన్నికల్లో కూడా పార్టీ ఓడినప్పటికీ,ముఖ్య నాయకులు పార్టీ మారినప్పటికీ క్యాడర్ మాత్రం చెక్కుచెరలేదని భావన అధిష్టానం దృష్టిలో ఇటు అభ్యర్థికి కూడా ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్కు వచ్చిన 62,000 ఓట్లకు తోడు ప్రభుత్వ వ్యతిరేకత,యువత ,నిరుద్యోగులు కార్మికుల ఓట్లపై ఆయన గంపెడు ఆశలు పెట్టుకున్నాడు.గత రెండు ఎన్నికల్లో బీసీలకే కాంగ్రెస్ నుండి పోటీ చేసి అవకాశం ఇస్తే వారు ఓడిపోయిన ఈసారి కూడా మళ్లీ బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వడంతో ఆ వర్గం మొత్తం ఏక తాటిపైకి వచ్చి ఐలయ్యని గెలిపించుకునేందుకు ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి.ఆలేరులో అటు అభ్యర్థి సామాజిక సేవల బలం ఇటు కాంగ్రెస్ బలంతో భారీ మెజార్టీ సాధించనున్నట్లు ప్రచారం చేస్తున్నారు.

బీజేపీ ప్రభావం నిల్

ఆలేరునియోజకవర్గంలో ప్రస్తుతం బీజేపీ ప్రభావం ఏమాత్రం ఉండేట్లు కనిపించడం లేదు.రెండు ఎన్నికల్లో ఒకసారి బీసీ ఒకసారి ఓసి నిలబెట్టిన 5000 ఓట్లను మాత్రమే సాధించగలిగింది.ఈసారి బీసీ అభ్యర్థిగా పడాల శ్రీనివాస్ పోటీలో ఉన్నప్పటికీ ఆయన సొంత మండలం తుర్కపల్లిలో తప్ప మిగతా ఏడు మండ లాల్లో ఏమాత్రం ప్రభావం కనిపిం చడం లేదు.బిజెపి బిఆర్ఎస్ ఒకటే అని నినాదం ప్రజల్లోకి భారీగా పోవడం కూడా ఆ పార్టీకి నష్టం చేకూరుస్తుంది .ప్రస్తుతం ఆ పార్టీకి వచ్చే ఓట్లు కూడా ఏ ప్రధాన పార్టీ అభ్యర్థికి నష్టం చేకూర్చు తాయో చెప్పలేని పరిస్థితి నియోజక వర్గం లో ఏర్పడింది. ఆలేరులో ముఖా ముఖి పోరు ఉండడం ప్రజలు కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ అని ఆలోచిస్తూ ఉండ డంతో ఇటు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, అటు బీర్ల ఐలయ్యలు గెలుపు పై భారీ అంచనాలతో ఉన్నారు.

గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-పాలకీడు

ఈ నెల 25న హుజూర్‌నగర్ లో జరిగే గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సైదులు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఎస్టి డిక్లరేషన్, అంబేద్కర్ అభయ హస్తం పథకం, ఇందిరమ్మ పక్క ఇల్లు,పొడు భూముల పట్టా పంపిణీ,విద్య జ్యోతి పథకం,రెసిడెన్స్ స్కూళ్ళు హాస్టల్, విదేశీ విద్య ఎస్టీ కార్పొరేషన్ ఏర్పాటు, ఎస్టి రిజర్వేషన్ పెంపు పథకాలు గిరిజనులకు వస్తాయని తెలిపారు. గిరిజన తండాలలో ఇంటింటికి ఎస్టీ డిక్లరేషన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి గెలుపు కొరకు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదా నాయక్, మండల కార్యదర్శి మధు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగరాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణా నాయక్, రవి నాయక్, రాముడు నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, సందీప్, షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిషోర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి

నవ తెలంగాణ -నూతనకల్



తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్ల సింగారంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను, అమలు చేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. గత పాలకుల కాలంలో ఎడారిగా ఉన్న నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్ కె దక్కిందని అన్నారు.మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడురి సైదులుగౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు చూపిస్తున్న ఆదరణతో గెలుపు విషయంలో డోకా లేదు



● బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వేంల

ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్ పట్ల ప్రజల చూపిస్తున్న ఆదరణ సూర్యాపేట లో గెలుపు ను ఖాయం చేసిందని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. చివ్వేంల మండల కేంద్రంలో వెంకట రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలపోలింగ్ సమీపిస్తున్న తరుణంలో అనుసరించాల్సిన విధి విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఐదు రోజులే సూర్యాపేట భవిష్యత్తును మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది అన్నారు. పల్లె, పట్టణ ప్రజలంతా బిఆర్ఎస్ తోనే ఉన్నారన్న మంత్రి,ప్రచారం లో ప్రజలు చూపిస్తున్న ఆదరణతో గెలుపు విషయంలో డోకా లేదని, హ్యాట్రిక్ ఖాయమని అన్నారు. చేయాల్సిందల్లా సమిష్టిగా పని చేసీ ,భారీ మెజారిటీ సాధించాలన్నారు. నాయకుల మధ్య ఐక్యతే పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలనువివరించి ..లబ్ధిదారులతో మమేకం అవ్వండి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జెండాతో కొట్లాటలు తప్పా పథకాలు రావన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాంఢ్రింపులు తప్పా ఈ ప్రాంతాన్ని ఉద్ధరించిందేమీ లేదన్నారు.ప్రజలు ఇచ్చే ఓటమితో ట్రైగర్లకు శాశ్వత విముక్తి లభించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ,వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి , జెడ్పీటీసీ భూక్య సంజీవ్ నాయక్ ,ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్ , పి ఏ సి ఎస్ చైర్మెన్ మారినేని సుధీర్ రావు , ఎంపీటీసీ మిర్యాల పార్వతమ్మ గోవింద్ రెడ్డి , నాయకులు రౌతు నరసింహ రావు, రామగిరి నగేష్, అమరగాని అబ్బులు గౌడ్ , పుట్ట గురువేందర్, జటంగి వెంకటేశ్వర్లు, కంచర్ల గోవింద రెడ్డి , దొంగరి కోటేశ్వరరావు, నాగరాజు, లచ్చిరాం, నాగు నాయక్ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డుమెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండలో జోరుగా కుంభం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. కిల్లా నగర్ ,రామ్ నగర్, మారెమ్మ వాడ, అయ్యప్ప నగర్ కాలనీ, మాంటిసోరి కాలనీ, బేడ బుడగ జంగాల కాలనీ, ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్, బీసీ కాలనీ, వెంకటేష్ నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. రాబోయే మూడు నెలల్లో పథకాలు అన్నిటిని అమలు చేస్తామని తెలిపారు ,బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నన్ను గెలిపించి సత్తా చాటాలి

● సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



నియోజకవర్గానికి జరిగే సాధారణ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీపీఐ(ఎం) సత్తా చాటాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి కోరారు. గురువారం పట్టణంలోని పలు వార్డులలో ఆమె స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తుందన్నారు. అన్ని వర్గాల సమస్యలను భుజాన వేసుకొని పోరాటాలతో ముందుకు వెళ న్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలు చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్మరణీయమన్నారు. ఆయా వార్డులలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు ,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి , దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు ,కొప్పుల రజిత, వెలుగూ రు జ్యోతి, మేకనబోయిన సైదమ్మ ,నర్మద, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ,శాఖ కార్యదర్శి తురక వీరయ్య, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ , ఇందిరాల లక్ష్మమ్మ, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు ,చింతకాయల పర్వతాలు, శీలం సాంబయ్య, రేపాకుల వీరస్వామి, బత్తిని అక్కమ్మ ,శీలం నాగమణి, మట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీలో వ్యక్తిగత విమర్శలు తప్ప ప్రజా సమస్యల ప్రస్తావనే లేదు

● ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపండి

● సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చినవెంకులు

నవతెలంగాణ -రామన్నపేట

ప్రజల సంక్షేమం కోసం చట్టాలు రూపొందించే చట్టసభల్లో ప్రజా సమస్యలపై ప్రస్తావించకుండా వ్యక్తిగత విమర్శలే చేస్తున్నారని, ఈ విధంగా ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోగా ప్రజాధనం వృధా అవుతుందని సిపిఐ (ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చినవెంకులు అన్నారు. గురువారం మండలంలోని నీర్నేముల, శోభనాద్రిపురం, లక్ష్మాపురం, కక్కిరేణి గ్రామాలలో సిపిఐఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న వెంకలు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే వ్యక్తి అసెంబ్లీలో ఉంటే ప్రజా సమస్యలపై నిలదీస్తారని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ దేవుడు లేని దేవాలయంల ఉంటుందని, ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకులు కరువయ్యారని ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపించాల్సిన అవసరం ప్రజలపై ఉందని వారన్నారు. గ్రామాలలోని ప్రజలు అమ్మలు, అక్కలు, చెల్లెలు, అన్నలు, తమ్ముళ్లు, పెద్దలు సిపిఎం పార్టీ వెంట మేము సైతం మీతో అంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం కొట్లాడి అసెంబ్లీలో ప్రజావాణి గొంతై మాట్లాడే సిపిఎం అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఎర్ర జెండా చేతబట్టి అడుగులో అడుగు వేస్తూ కదలి వస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బండ జగన్మోహన్ రెడ్డి, గోగు లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ అంజయ్య, వార్డు సభ్యులు రషీద్, జంగిలి కుమార్, నాగటి మహేష్, మండల నాయకులు బల్గూరి అంజయ్య, వేముల సైదులు, గాదె నరేందర్, గొరిగె సోములు, మల్లం మహేష్, లకపక రాజు, ప్రశాంత్, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని ఇల్లే లేదు



● డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం నియోజకవర్గం స్థాయి, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన మహాసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా సబండ వర్గాల ప్రజలు అధికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు పథకం కెసిఆర్ ప్రవేశపెట్టి వారికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే చెందుతుంది అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు సి ఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ద్వారా 1 లక్ష 1,016 అందిస్తున్నారని కొనియాడారు. క్యస గల్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి.శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి. రవీందర్, సంఘం నాయకులు కూరెల్ల. రమేష్, కందుల. శంకర్, మాజీ ఎంపీపీ



కాసగళ్ల. అనసూయ, భూష. మహేష్,గ్యాదపాక.నాగరాజు, సంఫీ. స్వామి,రంగాపురం. స్వామి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

● భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బిఆర్.బాలకృష్ణన్

నవతెలంగాణ -భువనగిరి రూరల్



అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బిఆర్.బాలకృష్ణన్ సూచించారు. గురువారం ఆయన ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేష్ కుమార్ తో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇన్‌కంటాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, ఎల్‌డిఎం, వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలు, 183 లొకేషన్లు, 28 సెక్టార్ రూట్ల ఏర్పాటు చేయడం జరిగిందని, 2,16,941 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలు, 223 లొకేషన్స్, 36 సెక్టార్ రూట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని, 2,33,267 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. సి-విజిల్ ద్వారా వచ్చిన 64 ఫిర్యాదులను, 1950 ద్వారా వచ్చిన 142 ఫిర్యాదులను పరిష్కరించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు అనుమతుల కోసం వచ్చిన 558 దరఖాస్తులలో 428 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర పోలీసు శాఖ ద్వారా తీసుకున్న బందోబస్తు ఏర్పాట్లు, యాక్షన్ ప్లాన్ ను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, ఎంసిసి నోడల్ అధికారి సునంద, ఇన్కమ్ టాక్స్ నోడల్ అధికారి మానస్ తెహరీ, జీఎస్టి అసిస్టెంట్ కమీషనర్ అభిలాష బిస్త్, స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ పద్మ, లీడ్ జిల్లా మేనేజరు రామకృష్ణ, సోషల్ మీడియా నోడల్ అధికారి సాహితి, అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ వెంకట రెడ్డి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

జూలకంటి గెలుపునకు విస్తృత ప్రచారం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామ గ్రామాన వార్డు వార్డుల్లో సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటికి తిరుగుతూ రంగన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలలో రంగన్న గెలుపుకు విశేష స్పందన లభిస్తుందని ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, దేశిరం నాయక్, వీరాచారి, విష్ణు, వాడపల్లి రమేష్, నిరంజన్, సాంబ నాయక్, పాషా,బాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తి దొంగలు అరెస్ట్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

పలు గ్రామాల్లో పంటచేల నుంచి పత్తి దొంగిలిస్తూ గత పదిహేను రోజుల నుండి పత్తి రైతులను బెంబేలెత్తిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ బీసన్న తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలంలోని పిల్లి గుండ్ల తండాతోపాటు పెద్దవూర మండలంలోని కుంకుడుచెట్టు, అనుముల మండలంలోని పాలెం గ్రామాల్లో బాధిత రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. గురువారం నెల్లికలు అడ్డరోడ్డు వద్ద ఎస్ఐ సురేష్, ఎస్ఐపి రమేష్, వాహనాల తనిఖీలలో భాగంగా అనుమానాస్పదంగా ప్రవర్తించిన బొలెరో వాహనం డ్రైవరు, ఆటోలో ఉన్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు తునికి నూతల గ్రామానికి చెందిన రామావత్ మేఘ, రమావత్ హథిరాం, రామావత్ దత్తు, రామావతు నరేష్, గోడుముడక గ్రామానికి చెందిన బూడిద శ్రీకృష్ణ గుర్తించారు. వారు ముఠాగా ఏర్పడి ఉదయం ఆటోలో పంట పోలాల చుట్టూ రెక్కి నిర్వహించి రైతులు చేలలో సేకరించిన పత్తి బోరాలను రాత్రి దొంగిలించి బొలేరాలో తరలించేవారని నేరాన్ని ఒప్పుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారివెంట కానిస్టేబుల్ హేమంత్ ప్రశాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు. రైతులు సేకరించిన పత్తిని పోలాలో ఉంచొద్దని సిఐ బీసన్న తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి బాధాకరం

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచార స్టిక్కర్స్ అనిపించిన గూడపూర్ సురేష్ పై వీరేశం అనుచరులు దాడి చేయడం బాధాకరమని గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పేర్కొన్నారు గురువారం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో స్టిక్కర్స్ అంటిస్తున్న సురేష్ ను అతని భార్య స్వప్న అప్రమత్తం చేయకపోతే చంపేసేవారని పేర్కొన్నారు. ప్రజలు దాడులు, దౌర్జన్యాలను ఖండించి న్యాయం వైపు నిలబడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి కృష్ణమూర్తి, నాయకులు సోమయాదగిరి, లింగారెడ్డి పాల్గొన్నారు.

అంతర్ జిల్లా పాలిటెక్నిక్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్ జిల్లా పాలిటెక్నిక్ క్రీడలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 9 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన బాలురు మరియు బాలికలు వివిధ రకాల క్రీడలలో పోటీ పడతారు. ఈ క్రీడలకు టీఎస్ జెన్కో డైరెక్టర్ (సివిల్) ఎ. అజయ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా టీఎస్ జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ గౌరవ అతిథిగా, మరియు టీ ఎస్ జెన్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ రఘురాం విశిష్ట అతిథిగా క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని క్రీడలను ప్రారంభించారు. టిఎస్ జెన్కో డైరెక్టర్ అజయ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక వ్యాయామంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ఐలయ్య, కన్వీనర్ గా కె. ఆంజనేయులు, సీనియర్ లెక్చరర్ కో కన్వనర్, కళాశాల విభాగాదిపతులు బి. ప్రతాప్ కుమార్ మరియు మోకెన శంకర్ నిర్వాహకులుగా బాధ్యతలు నిర్వహించారు. కళాశాల పీడీ జివి కృష్ణారావు, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేడు బొజ్జ చిన్న వెంకులు పర్యటన

నవతెలంగాణ-చిట్యాల టౌన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ఈనెల 24న శుక్రవారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు, గుండ్రంపల్లి ,సుంకనపల్లి ,ఏపూరి, బొంగుని చెరువు, చిన్న కాపర్తి, చిట్యాలలో పర్యటిస్తారని సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఒక ప్రకటనలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్ ఆ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నాయకులు ఎస్కే ఇబ్రహీం, ఏనుగు అంజిరెడ్డి, బొబ్బల రాంరెడ్డి, కోమటిరెడ్డి రామ్ రెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, సాగర్ల గోవర్ధన్, జిట్ట చిన్న స్వామి తదితరులు ఉన్నారు.

పెచ్చులూడుతున్న ప్రభుత్వ ఆస్పత్రి భవనం



- నత్తనడకన ఆసుపత్రి నిర్మాణ పనులు
- కూలేందుకు సిద్ధంగా ఉన్న వైద్యశాల
- వర్షం వస్తే గోడలకు విద్యుత్ షాక్
- కనుమరుగైన కనీస సదుపాయాలు
- త్రాగునీటికి ఇబ్బందులు



నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పైకి రంగులతో కనబడుతున్నా లోపల మాత్రం కూలిపోయి, ఇనుప ఊచలు తేలి పైన పటారం లోన లోటారం అన్న చందంగా ఉంది ఆస్పత్రి దుస్థితి. 1994లో అప్పటి వ్యవసాయ శాఖమంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికి 28 ఏళ్ళు గత 10ఏళ్ల కింద చిన్న మరమ్మత్తులు చేపట్టారు. ఆ తరువాత 4 ఏండ్ల కింద మరమత్తులకు రూ.3 లక్షలు కేటాయించారు. ఆసుపత్రుల్లో చేసే పనిఎక్కువ ఉన్నందున టెండర్లు రాక పనులు ఆగిపోయాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దాంతో పరిస్థితి మరింత స్లాబు పెచ్చులు ఊడి పడుతుండడంతో గదులలోకి వెళ్లాలంటేనే వైద్యులు, సిబ్బంది జంకుతున్నారు. వర్షం వస్తే ఆసుపత్రి గోడలకు షాక్ వస్తుంది. దీంతో సిబ్బంది భయం, భయంగా డ్యూటీ చేయాల్సిన పరిస్థితి. బుధవారం ఉదయం పైపిచ్చేలు ఊడి కింద పడిపోతున్నాయి. అటు వైపు వెళ్లదామంటేనే సిబ్బంది భయపడుతున్నారు.

పెచ్చులూడుతున్న స్లాబు..

ఆసుపత్రిలో మొత్తం 8 గదులు, ఒక వరండా ఉన్నాయి. ఇందులో యుడిసి పూర్తిగా కూలిపోయింది. లాబ్, వ్యాక్సినేషన్ గదులు 80 శాతం శిథిలావస్థకు, వరండా వర్షం వస్తే నీళ్లే, వర్షపు నీళ్ల కరెంటు మీటరులోనుంచి కారి గోడలకు విద్యుత్ వస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రి భవనం స్లాబులు అనేక చోట్ల పెచ్చులూడి రాడ్లు బయటపడి ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదు. శిథిలావస్థకు చేరి ఏళ్ళుగడుస్తున్నా పట్టించుకోక పోవడంతో సిబ్బంది, రోగులు ప్రాణ భయంతో వణికి పోతున్నారు.

మండలంలో 46 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ ఆస్పత్రి స్థితి గతులకు భయపడి ఇక్కడ చికిత్స పొందేందుకు ప్రజలు జంకుతున్నారు. దీంతో రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. అంతేగాక కనీసం అక్కడకి వచ్చిన రోగులు టాబ్లెట్ వేసు కుందామన్న చుక్క నీళ్లు దొరకని దుస్థితి. సిబ్బంది ఎవరి బాటిళ్లలో వారే నీళ్లు తెచ్చుకుంటారు. గతంలో స్టాఫ్ నర్స్ పరిస్థితి మరీ ఘోరం బాటిళ్లలో నీళ్లు అయిపోయినప్పుడల్లా బయటికి వెళ్లాల్సివచ్చేది ఆసమయంలో రోగులు టాబ్లెట్లకు వస్తే లేరని వెళుతున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కొంత మెరిగయింది. పెదవూర లో హాస్పిటల్ శిదిలావస్తకు చేరడంతో జెడ్‌పి సమావేశాలలో ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి అనేక సార్లు ఆసుపత్రి అంశాన్ని తీసుక రావడంతో మండలానికి 1.58 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరైంది. దీంతో ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్మాణం చేపట్టారు. ఊరికి మధ్యన ప్రభుత్వ కార్యలయాల ఆవరణలో ఏర్పాటు చేస్తుండడం, ఆసుపత్రి గుర్తు తెలియని మృత దేహం వస్తే గుర్తుపట్టి తీసుకెళ్లేవరకు కొంత ఆలస్యం జరిగి నప్పుడు వాసన, కరోనా లాంటి వ్యాదులు వచ్చినపుడు ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా ఈ ఆసుపత్రిని మార్కెట్ యార్డు పక్కన ఏర్పాటు చేయాలని కొంత చర్చ జరిగింది. దాంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ భూమి కొంతమంది కబ్జా చేసుకున్నారని తెలవడంతో తిరిగి ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆగిపోయిన పనులు గత రెండు నెలలుగా నడుస్తున్నాయి.

నూతన ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి: వైద్యాధికారి నగేష్

ఆసుపత్రి సమస్యలపై గతంలో అనేకసార్లు ఉన్నతాధికారులకు నివేధికలు అందజేశాము. రూ.3 లక్షలు మంజూరయ్యాయి. టెండర్లుకు ఎవరూ రాకపోడంతో పనులు ఆగిపోయాయి. ఈ విషయం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఏఎల్ఏ దృష్టికి కూడా తీసుకెళ్లాము. నూతన భవనం మంజూరు అయింది పనులు జరుగుతున్నాయి.

ఓటర్ గైడ్‌ను తప్పనిసరిగా అనుసరించాలి

జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఈనెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటర్ గైడ్‌ను ఓటర్లు తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్ గరువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్ ను బిఎల్ఓల నుండి పొందాలన్నారు. కేవలం ఓటర్ స్లిప్ మాత్రమే ఉంటె ఓటు వేయడానికి అనుమతించరని, ఎన్నికలలో ఓటు వేయడానికి ఎపిక్ (ఓటర్ ఐడీ) కార్డు లేదా ఆధార్ కార్డు, ఏం ఎన్ ఆర్ ఇ జి ఎ జాబ్ కార్డు, పోస్టాఫీస్ లేదా బ్యాంక్ జారీ చేసిన ఫొటోతో ఉన్న పాసుబుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఆర్.జి.ఐ జారీ చేసిన ఎన్టీఆర్ స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎమ్మెల్యే ఎంపీ, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం, దివ్యాంగుల ఐడెంటిటీ కార్డు లలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును ఓటర్ సమాచార స్లిప్ ను పోలింగ్ కేంద్రంలో చూపించి పోలింగ్ బూత్ లోకి ప్రవేశించాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ఫోన్లు, కెమరాలు, ల్యాప్టాప్లను, మొదలగు ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. దివ్యాంగుల కోసం పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా ర్యాంపులు, క్యూలు, వీల్ చైయిర్స్తో పాటు బ్రెయిలీ లిపితో కూడిన ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

పాఠశాలల్లో మతపరమైన శిక్షణపై చర్యలు తీసుకోవాలి

బర్రెలక్కపై భౌతికదాడి హేయమైన చర్య
కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను
నవతెలంగాణ-హాలియా

పాఠశాలల్లో మతపరమైన శిక్షణపై చర్యలు తీసుకోవాలని కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. హాలియా, తిరుమలగిరి సాగర్ డొక్కల బాయి తండాలో భారతీయ సార్వత్రిక విద్యాలయంలో ప్రైవేట్ పాఠశాలలో చట్ట విరుద్ధంగా మతపరమైన, చాందసవాద శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో విద్యాబోధన మాత్రమే చేయాల్సి ఉండగా చట్ట విరుద్ధంగా హాలియా, డొక్కల బాయి తండా లోని భారతీయ సార్వత్రిక విద్యాలయం పాఠశాలలో బలవంతంగా విద్యార్థులపై ఛాందస వాద భావాలు నూరిపోస్తున్నారని, పాఠ్యాంశాలకు సంబంధం లేని ఆర్ఎస్ఎస్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

బర్రెలక్క పై భౌతిక దాడిహేయమైన చర్య..

కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతీ శిరీష (బర్రెలక్క)పై జరిగిన దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను హాలియాలో గురువారం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో వయోజనురాలైన నిరుద్యోగ దళిత యువతీ స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందన్నాఉరు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది. పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోనీ, వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని.

మామ గెలుపునకు కోడలు ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ గురువారం ఆయన కోడలు జూలకంటి దివ్య సుందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓ హోటల్ వద్ద మిర్చి బోండాలు వేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. ప్రజల పక్షాన పోరాడే జూలకంటి రంగారెడ్డికి ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అన్ని వర్గాలకూ కేసీఆర్ అన్యాయం చేస్తున్నాడు

● ఈబీసీ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలకూ కేసీఆర్ అన్యాయం చేస్తున్నాడని ఈబీసీ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి,మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యుసూబ్ బాబు అన్నారు. గురువారం నాగార్జునసాగర్ లోని విజయ విహార్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేదలకు సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని తెలంగాణ ప్రజలు ఆశించారని కానీ ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ అన్ని సమస్యలు అందరి సంక్షేమం పక్కన పెట్టి తన కుటుంబం, మిత్రులు. బంధువుల సంక్షేమంపై దృష్టి పెట్టి అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ఓడగొట్టి కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి నాయకులు చిలకమర్రి రామిరెడ్డి బీసీ సేవా సమితి నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు హుండీ ఆదాయం లెక్కింపు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోగల చెరువుగట్టులోని శ్రీపార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానములోని హుండీలను లెక్కించారు. మొత్తం 58 రోజులకు గాను రూ. 32,77,778/- లు వచ్చిందని కార్యనిర్వహణాధికారి ఎస్ నవీన్ పేర్కొన్నారు. ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖసహాయ కమీషనరు కె. మహేంద్రకుమార్, దేవస్థాన నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మీ, నందిగామ దుర్గ శివసాయి సేవా సమితిసభ్యులు, ఐ.డి.బి.ఐ., చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

కోకో పోటీలకు ఎంజీయూ మహిళా జట్టు ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తమిళనాడు రాష్ట్రం కేంద్రీయ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబర్ చివరి వారంలో జరగనున్న దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళా కోకో పోటీలకు ఎంజియు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఎంపికను గురువారం ఎంజియు అధ్యాపకులు రామావత్ మురళి, డా శ్రీనివాస రెడ్డి, వివిధ కళాశాలల పీడీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మాటల ప్రభుత్వాలు మాకొద్దు

నవతెలంగాణ-చింతపల్లి

రోజుకో మాట గంటకో మాట మాట్లాడే మాటల ప్రభుత్వాలు మాకొద్దు అని మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం కురుమేడు గేటు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌను జంగయ్య, కురుమేటి బజారు, ఏకరి వెంకటయ్య, శివకుమార్, సాలయ్య, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఐతపాక సుభాష్,, కురుమేటి శేఖర్, పులి కంటి జంగయ్య తదితరులున్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకట ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా డమ్మీ బ్యాలెట్ బాక్స్ తో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏర్పుల అంజయ్య, గ్రామ శాఖ రేణుకుంట్ల నరేందర్,వరికుప్పల గంగయ్య, ఏర్పుల శేఖర్,ఏర్పుల మల్లయ్య,ఏర్పుల డబ్బా నరసింహ,కల్మెర యాదయ్య,పోలే మల్లయ్య,చాపల శ్రీకాంత్,పాక కిరణ్,లిప్పర్తి శ్రీరాములు,ఎండి అక్బర్,గుండ్ల శంకర్,అయితగోని వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ అటు వైపే

నవతెలంగాణ-పెద్దఅడిశర్ల పల్లి

దేవరకొండ శాసన సభ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ గెలుపు కోసం రాష్ట్ర మున్సిపాల్,ఐటి శాఖ మాత్యులు కె.తారక రామారావు గురువారం పట్టణంలో నిర్వహించిన ద్విచక్ర వాహనాల ర్యాలీలో పాల్గొనెందుకు ఉమ్మడి మండలం నుండి ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి,పార్టీ అధ్యక్షులు వై.వల్లప రెడ్డి అధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

కాంగ్రెస్ నుంచి సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని మైసమ్మ కుంట తండాకు చెందిన శ్రీధర్, రాము, శ్రీహరి, హుస్సేన్, మౌలాలి సారథ్యంలో 100 యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సిపిఎం పార్టీలో చేరారు. సిపిఎం మండల నాయకులు బాబు నాయక్ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక కష్టజీవుల కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు యువకులు పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగన్న గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూకల జగదీశ్ చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, పరశు రాములు, వీరాచారి, పాషా తదితరులు ఉన్నారు.

మైక్రో అబ్జర్వర్లు విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

● నోడల్ అధికారి రాజ్ కుమార్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎన్నికల రోజు మైక్రో అబ్జర్వర్లు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని శిక్షణ నోడల్ అధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని ఉదయాదిత్యా భవన్ లో మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. అనంతరము పోలింగ్ తేదీన మాక్ పోలింగ్ నిర్వహణలో 50 ఓట్లు వేశారా? లేదా అనే విషయాన్ని పరిశీలించి రిటర్నింగ్ అధికారులకు తెలియపరచాలన్నారు. పోలింగ్ ప్రారంభమైన సమయము, సీటింగ్ అరేంజ్మెంట్స్, ఓటింగ్ కంపార్ట్మెంట్స్, పోలింగ్ సరళిని పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రొఫార్మాలు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేయాలని ప్రిసైడింగ్ అధికారులకు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ, ఈవీఎం మిషిన్ల పనితీరు, వివిధ ప్రొఫార్మాల నిర్వహణ, పూర్తి చేయాల్సిన రిజిస్టార్లు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్ల నోడల్ అధికారి శ్రామిక్, శిక్షణ నోడల్ అధికారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేసీఆర్ గొప్ప విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వమే తెలంగాణ రాష్టానికి శ్రీ రామ రక్ష అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ లోని తన క్యాంపు కార్యక్రమంలో మీడియా మిత్రులతో చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నరని, ఆ పార్టీ గెలిచేది లేదని ఆ పార్టీ నేతలకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం అస్సలు రానే రాదని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ఆదరించకపోతే రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బిసి బంధు, 24 గంటల ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలు ఆగిపోయి, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మళ్ళీ బి ఆర్ యస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రి గా హ్యాట్రిక్ సాధించడం పక్కా అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-కేతపల్లి

ఆత్మ హత్య కు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కేతేపల్లి మండల కేంద్రములో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతపల్లి గ్రామానికి చెందిన బయ్యా వెంకన్న వయసు 50 తాగుడు కు బానిసై ఈ నెల 15.11.2023 నాడు ఇంట్లో పురుగు మందు తాగి హాత్మ హత్య కు పాల్పడినాడు.అతని కుటుంబ సభ్యులు వెంటనే సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.మృతుని భార్య ముత్తమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు.

మాచారంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని మాచారం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి, గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పోతురాజు, దేవాలయ ప్రారంభోత్సవంలో భాగంగా గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా వేద పండితులు ఇటువంటి నరేందర్ శర్మ, రమణ, సత్యనారాయణల ఆధ్వర్యంలో గణపతి హెూమం, మంటప పూజలు, మూలమంత్ర హెూమములు నిర్వహించి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజస్థంభమును గురువారం ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోలక బొబ్బయ్య సైదమ్మ, దేవత మూర్తుల విగ్రహాల దాత గ్రంధి వెంకటేశ్వర్లు పుష్పమ్మ, దేవాలయ స్థలం సింహద్వారం నిర్మాణం. దాతలు కీర్తిశేషులు కందిమల్ల లింగారెడ్డి పుష్ప లీలమ్మ, కందిమల్ల ప్రతాపరెడ్డి సుజాతమ్మ వీరి జ్ఞాపకార్థం వారి కుమారులు కందిమల్ల పిచ్చిరెడ్డి నిర్మల, నర్సిరెడ్డి విజయలక్ష్మి, మాధవి, భాస్కర్ రెడ్డి నవ్య, ప్రతాపరెడ్డి సుజాతమ్మ, కరుణాకర్ రెడ్డి కమల, ఉపేందర్ రెడ్డి అనిత, కూతురు కలకోల జ్యోతి శ్రీనివాసరెడ్డి , పటేల్ శకుంతల నరసింహారెడ్డి, ధ్వజస్తంభ దాతలు బోలక చిన్న పెంటయ్య మల్లమ్మ, జ్ఞాపకార్థం వారి కుమారులు, బోలక దేవయ్య, బొబ్బయ్య, సోమయ్య, చౌడయ్య, వెంకన్న, ముత్యాలమ్మ పోతురాజు విగ్రహ దాతలు వీరబోయిన బ్రదర్స్, మాలాదరణ స్వాములు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అందజేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నెలకు ఒకసారి అయినా ఉచిత వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అన్నారు గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అపోలో రీచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గైనకాలజీ పల్మనాలజీ పీడియాట్రిక్ విభాగాలకు చెందిన డాక్టర్లు బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు బాలికల రక్త గ్రూపులు హిమోగ్లోబిన్ పర్సంటేజీ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు మందులు అవసరమైన విద్యార్థినులకు ఉచితంగా మందులను అందజేశారు ఈ వైద్య శిబిరంలో 400 మంది బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయేందర్, రుఖాస్ని, రాగ మాలిక దేవి ,సంజన మార్కెటింగ్ టీం సభ్యులు పాండు నాయక్, బాబు నాయక్ ,రవి, రవీంద్ర తదితరులు ఉన్నారు.